క్లుప్తంగా

గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

కాళ్ల: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని సర్వోదయ మండలి జిల్లా కన్వీనర్ ప్రసాదరాజు తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గాంధీ స్మారక నిధి, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గాంధీజీ ఆశించిన సురాజ్యం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జూనియర్, సీనియర్, కళాశాల స్థాయి విజేతలకు సర్టిఫికెట్లను బుధవారం పంపిణీ చేశారు. పెదఅమిరం ఎంజీఎం ట్రస్ట్ భవనంలో ట్రస్ట్ నిర్వాహకులు సాయిబాబా చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు సీహెచ్ రామకృష్ణంరాజు, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎస్ఎన్ రాజు, మురళి పాల్గొన్నారు.

గుడాల గోపీకి ఎమ్మెల్సీ రవీంద్ర పరామర్శ



గోపన్నను పరామర్శిస్తున్న వంకా రవీంద్ర

వీరవాసరం: పాలకొల్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సోదరుడు గుడాల వెంకట సుబ్బయ్య(చిన్న) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ వంక రవీంద్ర బుధవారం గోపీని పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సతీష్‌కు పీవీఎల్ పరామర్శ



సతీష్‌ను పరామర్శిస్తున్న పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: పితృవియోగంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, ఉండి పట్టణ మాజీ అధ్యక్షుడు రాయి సతీష్‌ను పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పీవీఎల్ నర్సింహరాజు బుధవారం పరామర్శించారు. ఆపద కాలంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు(వాసు), రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మంతెన యోగేంద్రబాబు, వైఎస్సార్‌సీపీ ఎస్ఆర్ఐ వింగ్ రాష్ట్రాధ్యక్షుడు దిరిశాల కృష్ణశ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గమహంకాళి తదితరులు పాల్గొన్నారు.


స్వాతంత్ర్య దినోత్సవానికి సిద్ధం కావాలి



సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ దిగుతున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం (ప్రకాశంచౌక్): ఆగస్టు 15న నిర్వహించబోయే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవాలకు సన్నద్ధం కావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో భాగంగా జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ వద్ద బుధవారం కలెక్టర్ సెల్ఫీ దిగారు. కలెక్టర్ మాట్లాడుతూ త్రివర్ణ పతాకంతో దిగిన సెల్ఫీలు 'హర్ ఘర్ తిరంగా' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ నెల 15 తేదీ వరకు ప్రతీ ఒక్కరూ తమ ఇళ్ల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు కవాతు మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన ఉండాలన్నారు.

అప్రజాస్వామికంగా ఉప ఎన్నికలు



గౌరీ సుభాషిణి

పెనుమంట్ర: పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలు అప్రజాస్వామికంగా సాగాయని పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి బుధవారం ఒక ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎన్నికల నిర్వహించే అధికారులు అధికార టీడీపీకి తొత్తులుగా వ్యవహరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడటం దురదృష్టకరమని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ, స్వతంత్ర అభ్యర్థుల ఏజెంట్లను పోలింగ్ బూత్‌లకు వెళ్లకుండా అధికార కూటమి నేతల అడ్డుకోవడం వారికి పోలీసులు అండగా నిలవడం దుర్మార్గమని పేర్కొన్నారు. కొందరు అధికారులు టీడీపీ నేతలకు వత్తాసు పలకడం చూస్తుంటే రాష్ట్రఎన్నికల చరిత్రలోనే ఉపఎన్నికలు సంఘటన మాయని మచ్చగా నిలిచాయని విమర్శించారు.

ఓ వైపు వర్షం.. మరోవైపు ఆర్‌ఓబీ నిర్మాణం



ఉండి: సీసీ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



ఉండి: ఎన్నార్పీ అగ్రహారంలో నీటమునిగిన బీసీ కాలనీ సీసీ రోడ్డు



ఆకివీడులో బుధవారం రాత్రి వర్షం కురుస్తున్న దృశ్యం

ఉండిని నిండా ముంచిన వైనం

ఉండి: ఒకవైపు వర్షం మరోవైపు రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం ఉండి గ్రామాన్ని ముంచేస్తున్నాయి. ప్రస్తుత వర్షాకాలంలో అప్పుడప్పుడు వరుణుడు పలకరిస్తూనే ఉన్నాడు. అయితే ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే సీసీరోడ్డు పూర్తిగా నీట మునిగిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు మరింతగా ముంపునకు గురైంది. జాతీయ రహదారి నుంచి ఉండి రాజులపేట, పెదపేట తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి నీటమునగడంతో ప్రజలు ఎంత ఇబ్బందిని ఎదుర్కొంటున్నారో? అర్థం చేసుకోవచ్చు. ఈ రోడ్డులో ప్రాథమిక పాఠశాలకు, జెడ్పీ హైస్కూల్‌కు, ఆసుపత్రికి వెళ్లాల్సి రావడంతో ప్రజలు, విద్యార్థులు, రోగుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సీసీ రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడం ఒక కారణమైతే మరోవైపు అదే ప్రాంతంలో నత్తనడకన నిర్మాణమవుతున్న ఆర్‌ఓబీ మరో కారణంగా కనిపిస్తుంది. డ్రెయినేజ్ సదుపాయం సరిగ్గా లేకపోవడంతో వర్షపునీరు, వాడకం నీరు, అదే ప్రాంతంలో ఉన్న రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నీరు ఇలా అన్నీ కలిసి ఉండిలోని ఓ ప్రధాన రహదారిని ముంచేస్తున్నాయి.

ఎన్నార్పీ అగ్రహారంలో ఇలా

బుధవారం సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా ఎన్నార్పీ అగ్రహారం బీసీ కాలనీకి వెళ్లే రహదారి పూర్తిగా నీట మునిగింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు సిబ్బందిని సమాయత్తం చేసి డ్రెయిన్‌లను సరిచేస్తే గానీ అగ్రహారంతో పాటు మండల వ్యాప్తంగా ముంపు సమస్య పరిష్కారం కాదని ప్రజలు వాపోతున్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల్లో బుధవారం రాత్రి నుంచి భారీ వర్షంతో ప్రజలు సేదతీరారు. అయితే రాత్రి వేళ్ల ఇంటికి చేరుకునే సమయంలో కురుస్తున్న వర్షానికి తడుస్తూ ఇబ్బంది పడ్డారు. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షంతో రైతులకు మేలు జరిగేనా అని పలువురు సందేహం వ్యక్తంచేస్తున్నారు. మరోవైపు వాతావరణ మార్పులతో రొయ్యల, చేపల పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని వాపోతున్నారు. గత రెండు నెలలుగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో కనీస వర్షపాతం కూడా నమోదు కాలేదు. వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తే నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో 2 నుంచి 4.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రెండు నెలల్లో గరిష్టంగా 20 మిల్లిమీటర్ల వర్షపాతం ఒకటి రెండు సార్లు మాత్రమే కురిసింది. తుఫాన్ ప్రభావానికి భారీ వర్షం కురుస్తుందా? లేక చినుకుల వర్షంతోనే ఈ ప్రాంతం తడుస్తుందా అనే సందేహంలో జనం ఉన్నారు.

17న క్విట్ ఇండియా అమరవీరుల సంస్మరణ

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక క్విట్ ఇండియా స్థూపం వద్ద ఈ నెల 17న ఉదయం తొమ్మిది గంటలకు క్విట్ ఇండియా అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కార్యక్రమ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. బుధవారం వెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.

మానవత్వానికి ప్రతీక రక్తదానం



మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న దృశ్యం

భీమవరం: మానవత్వానికి ప్రతీక రక్తదానమని, రక్తదానం చేయడం సామాజిక బాధ్యతని జేసీఐ అధ్యక్షుడు అశ్విని చైతన్య అన్నారు. భీమవరం డీఎన్నార్ కళాశాల రోడ్డులోని ఎస్ఎల్ గ్రాండ్‌లో జేసీఐ, జెకాం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 70 మంది సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జెకాం భీమవరం చైర్మన్ పెరుమాళ్ళ రాము, వైస్ చైర్మన్ పేరిచర్ల కృష్ణంరాజు సెక్రటరీ పులగం మధుబాబు, ట్రెజరర్ బోండాడ కృష్ణకాంత్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రామభద్రిరాజు పాల్గొన్నారు.

చాక్లెట్ తయారీ పరిశ్రమ ప్రారంభం

ఉండి: మండలంలోని మహదేవపట్నంలో చాక్లెట్ తయారీ చిన్నతరహా పరిశ్రమను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు ప్రారంభించారు. గ్రామంలోని మహంకాళమ్మ స్వయం సహాయక సంఘానికి రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా రూ.8.75 లక్షల సబ్సిడీతో రూ.25 లక్షల రుణం మంజూరు చేయగా స్లో బీన్ చాక్లెట్ తయారీ చిన్నతరహా పరిశ్రమను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జుత్తిగ నాగరాజు, డీఆర్డీఏ పీడీ వేణుగోపాల్, కవులు నవ్యశ్రీ, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత బస్సు ప్రయాణం

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లాలోని మహిళలకు శుక్రవారం నుంచి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎన్వీఆర్ వరప్రసాదరావు తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు డిపోలకు సంబంధించి 298 బస్సులకు గానూ 223 బస్సుల్లో మహిళ ఉచిత ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. పల్లె వెలుగు, అల్ట్రా, సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని స్పష్టం చేశారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

తాడేపల్లిగూడెం రూరల్: భారీ వర్షాలు, తుఫాను నేపథ్యంలో ఈ నెల 17 వరకు తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ కొనసాగుతుందని తహసీల్దార్ ఎం.సునీల్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 6 నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు మూడు షిఫ్టులుగా వీఆర్వోలు పని చేస్తారని పేర్కొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



కాళ్ల: ఏలూరుపాడులో అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీనివాసరావు



ఆకివీడు: దుంపగడపలో అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కాళ్ల: మత్తు పదార్థాలు, గంజాయి వంటి చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని కాళ్ల ఎస్సై ఎన్.శ్రీనివాసరావు సూచించారు. 'నిషాముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఏలూరుపాడు, జువ్వలపాలెం హైస్కూల్స్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వి.కృష్ణకుమారి, పి.తులసి తదితరులుపాల్గొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: మాదక ద్రవ్యాలు తీసుకోవడం ద్వారా బతుకు చిత్తు అవుతుందని, జీవితం నాశనమవుతోందని ఐసీడీఎస్ సీడీపీఓ వాణీ విజయరత్నం అన్నారు. మండలంలోని దుంపగడప గ్రామంలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మాదకద్రవ్యాల రహిత సమాజంపై విద్యార్థులకు అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత మత్తు చిత్తులో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుజాత, ఎస్సై హనుమంతు నాగరాజు, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన

భీమవరం: యువత డ్రగ్స్ బారిన పడకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని భీమవరం టూటౌన్ ఎస్సై కె.రామారావు అన్నారు. స్థానిక డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మాదకద్రవ్యాలు వాటి దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు) మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల ప్రవర్తనను గమనించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అంజన్ కుమార్, యాంటీ ర్యాగింగ్ కమిటీ కోఆర్డినేటర్ జీజీ రత్నం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత సేవలు అభినందనీయం



శాంతి రథాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రస్తుత తరుణంలో మానవీయ కోణంలో ఆలోచించి ఆచరణలో అమలు చేస్తున్న మానవత సంస్థ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం భీమవరం కలెక్టరేట్ ప్రాంగణంలో మానవతా సంస్థ రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన శాంతి రథాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మానవతా సంస్థ చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజు మాట్లాడుతూ అనాథ శవాలకు దహన సంస్కారాలు నిర్వహించడంతో పాటు, పేదలకు ఉచితంగా శాంతి రథాన్ని పంపుతామన్నారు. శాంతిరథం అవసరమైనవారు మానవత సంస్థ చైర్మన్ 94943 38086, వైస్ చైర్మన్ 94901 04401, ఎగ్జిక్యూటివ్ మెంబర్ 92474 62667 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఎల్‌డీఎం నాగేంద్ర ప్రసాద్, మానవత సంస్థ భీమవరం శాఖ చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజు, అధ్యక్షుడు చింతలపాటి రామకృష్ణ రాజు పాల్గొన్నారు.

రైతులకు అండగా పాలకవర్గం ఉండాలి

భీమవరం: పాలకవర్గ సభ్యులు రైతులకు అండగా ఉండాలని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్‌తో సహా సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.

త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం

ఆకివీడు: మండలంలోని చెరుకుమిల్లి సొసైటీ త్రిసభ్య కమిటీ బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప సభాపతి కె.రఘురామకృష్ణరాజు గ్రామంలో దాతల సేవలను కొనియాడారు.

కాళ్లకూరులో..

కాళ్ల: నూతనంగా ఎంపికైన త్రిసభ్య కమిటీ సభ్యులు సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేసి సొసైటీలను అభివృద్ధి బాటలో నడపాలని ఏపీ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజులు అన్నారు. మండలంలోని కాళ్ల, కాళ్లకూరు సొసైటీ త్రిసభ్య కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆఫీషియల్ పర్సన్ ఇంచార్జి సత్యనారాయణ సమక్షంలో త్రిసభ్య కమిటీ చైర్మన్లుగా ఎరుబండి రామాంజనేయులు, దండు ప్రణవమూర్తిరాజు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

హక్కుల అమలులో చిత్తశుద్ధి ఏదీ?



పెదపేటలో యుపీఎఫ్ సమావేశంలో మాట్లాడుతున్న జాన్సన్

ఉండి: రాజ్యాంగం హక్కులు కల్పిస్తున్నా వాటిని అమలు చేయడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని వైఎస్సార్‌సీపీ క్రిష్టియన్ మైనార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బ్రదర్ మేడిద జాన్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఉండి పెదపేటలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్ళవుతున్నా క్రైస్తవులకు స్వేచ్ఛా స్వతంత్ర్యాలు లేకుండాపోయాయని అన్నారు. అనంతరం స్థానిక లూథరన్ చర్చ్ కమిటీ సభ్యులు పాస్టర్ రెవరెండ్ మానుకొండ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో జాన్సన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యుపీఎఫ్ కార్యవర్గం సోడదాసి పీటర్, డాక్టర్ ఈలి డేవిడ్ మార్క్, నన్నేటి చంద్రబాబు, జోనాతాన్, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వేధింపులపై మున్సిపల్ కార్మికుల ఫిర్యాదు



కలెక్టర్ నాగరాణికి ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

భీమవరం: భీమవరం మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్ వేధింపుల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు విముక్తి కల్పించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, ఏఐటీయుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, సీఐటీయు జిల్లా కార్యదర్శి బి.వాసుదేవరావు, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి కొల్లాబత్తుల మహంకాళి కలెక్టర్ చదలవాడ నాగరాణికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భీమవరం పురపాలక సంఘం ప్రజారోగ్య విభాగంలో పని చేస్తున్న పర్మినెంటు, ఆప్కాస్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నిత్యం అధికారులు వేధిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉదయం 4 గంటలకు ముందే మస్తరుకు రావాలని, ఆదివారం సెలవు రోజున పనులు చేయాలని లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారని కలెక్టర్‌కు తెలిపారు. సెలవు దినాల్లో పని చేసినందుకు అవుట్ సోర్సింగ్ వర్కర్లకు జాతీయ, పండుగ దినాల్లో సెలవు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.


నూతన కమిటీపై ఆరోపణలు తగదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ బిలాల్

ఆకివీడు: రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి షేక్ మహ్మద్ అలీ ఆదేశాల మేరకు ఆకివీడు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా తనతో పాటు ఐదుగురు సభ్యుల ఏర్పాటు చేసిన కమిటీ పై ఆరోపణలు చేయడం తగదని చైర్మన్ బిలాల్ అన్నారు. స్థానిక షాదీఖానాలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ముస్లింల అభివృద్ధి కోసం తాను చేస్తున్న కార్యక్రమాలపై ఏ విచారణకైనా సిద్ధమేనన్నారు. పట్టణంలోని మసీదులు, ముస్లిం షాపింగ్ కాంప్లెక్స్ ఆదాయంలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. పదవులకోసం వెంపర్లాడే వ్యక్తులు తనను విమర్శించడం గురవిందగింజ సామెత గుర్తుకు వస్తుందని బిలాల్ చెప్పారు. సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ హుస్సేన్, కౌన్సిల్‌కోఆప్షన్ సభ్యులు ఎండీ. జక్కీ, అజ్మల్, మొబిన్, సాజిద్ , పరాద్, నదీమ్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి



తిరంగా ర్యాలీలో పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలులో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. బుధవారం భీమవరంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగాయాత్ర బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. భీమవరంలోని జిల్లా బీజేపీ కార్యాలయం నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు జరిగిన ఈ భారీ ర్యాలీని మంత్రి శ్రీనివాస వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బీజేపీ సీనియర్ నాయకులు పేరిచర్ల సుభాష్ రాజు, అల్లూరి సాయి దుర్గ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు పాల్గొన్నారు. అలాగే శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్స్ విద్యార్థులతో బుధవారం 500 మీటర్ల జాతీయ జెండాతో, 200 జాతీయ జెండాలను చేతిలో పట్టుకుని దేశభక్తి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. భారతీయ విద్యభవన్స్ చైర్మన్ ఉద్దరాజు విశ్వనాథరాజు, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు పాల్గొన్నారు. విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మంగం వేణు, వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఎం.శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.గంగరాజు పాల్గొన్నారు.

రూరల్ సీఐ కార్యాలయం తనిఖీ

నరసాపురం: వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం నరసాపురం రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని నరసాపురం డీఎస్పీ డాక్టర్ శ్రీవేద తనిఖీ చేశారు. సర్కిల్ పరిధిలోని పోలీసు స్టేషన్ల నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు నిర్వహణ, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కొత్త చట్టాలను ప్రతి పోలీస్ స్టేషన్‌లో అమలు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సర్కిల్ పరిధిలో తీసుకున్న చర్యలు, బ్లాక్‌స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. సమన్లు, నాన్ బెయిల్‌బుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. నరసాపురం రూరల్ సీఐ జి.దుర్గా ప్రసాద్, నరసాపురం రూరల్, మొగల్తూరు ఎస్సైలు టి.వెంకటసురేష్, జి.వాసు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడికి సాయం అందజేత

పాలకొల్లు సెంట్రల్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎంతో ఆనందం ఉందని వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తటవర్తి సుధాకరరావు అన్నారు. బుధవారం దగ్గులూరు గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు సీహెచ్ శ్రీనివాస్‌కు రూ. 10,500 ఆర్థిక సహాయం అందజేశారు. సుధాకరరావు మాట్లాడుతూ శ్రీనివాస్ గత కొంత కాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. ఇటీవల కాలు తొలగించడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి రావడంతో ఆర్థిక సహాయం అందించామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పీర్ సాహెబ్, మానెం బసవరాజు, పోతుల ఉమాశంకరరావు పాల్గొన్నారు.